Regd. No. H. NR. 28.
12 పేజీలు 75 పైసలు
18-11-1983 శుక్రవారం

సుగుణా
SUGUNA
మోటార్లు - పంపులు
మోనో బ్లాకులు
M/s మూర్తి యింజినీరింగ్ కం.,
మునేలారుపేటరోడ్డు, నెల్లూరు-1.
Phone: 5189 Res. 5152

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 46

Grams: XEROX
జెరాక్స్
(ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, బైనెన్సులు, ప్లానులు మొదలగు కాగితములకు కాపీలు ఇవ్వబడును.
Rtn. డి. వి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 3649

# వెంగళరావు ఇన్ - చెన్నారెడ్డి ఔట్ ?

తెలుగుదేశంపార్టీ పెద్దపల్లిలో ఎదుర్కొన్న పరాజయం, మార్టూరులో చావుతప్పి కన్ను లొట్టబోయి ఆ పార్టీ గెలిచినతీరు, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయరంగంలో ఆసక్తికర పరిణామాలకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఉపఎన్నికల ఫలితాలు ఇటు అధి

**హైదరాబాదులేఖ**

కారపార్టీకి, అటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెసుకు కనువిప్పువంటివని రాజకీయ పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. ప్రత్యేకించి తెలుగుదేశంపార్టీ ప్రజావ్యతిరేక విధానాలకు, ఆపార్టీ నాయకుడు శ్రీ ఎన్. టి. రామారావు ఒంటెత్తు పోకడలకు ప్రజల నిరసనను ఫలితాలు వ్యక్తంచేశాయని పేర్కొంటున్నారు. అట్లాగే ముఠా తత్వాలు విడనాడి సమష్టిగా ఎన్నికల్లో పోరాడితే వచ్చేఫలితాలెట్లా ఉంటాయనే సత్యాన్ని ఈఫలితాలు కాంగ్రెసువాదులకు రుజువుచేశాయనికూడా రాజకీయవర్గాల వారు అంటున్నారు.

ఉప ఎన్నికల్లో ఊహించనివిధంగా తెలుగుదేశంపార్టీ పతనంకావడం కాంగ్రెస్‌వాదులకు పెద్దజయంగా పేర్కొంటున్నారు. గతజనవరి ఎన్నికలలో ఓడిపోయినప్పటినుంచి నిరాశానిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్‌వాదులు ఉపఎన్నికలు ఇచ్చిన ఊపుతో తిరిగి చైతన్యం పుంజుకొంటున్నారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ విజయం మొదటినుంచి అంచనావేస్తున్నదే అయితే ముఖ్యమంత్రి అల్లుడు డాక్టర్ వెంకటేశ్వరరావు పోటీచేస్తున్న మార్టూరు నియోజకవర్గంలో గతసారికంటే తక్కువ మెజారిటీతో అతికష్టంతో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం రాజకీయవర్గాలను సంభ్రమాశ్చర్యాలలో ముంచివేసింది. అయితే మునుపెన్నడూ లేనంత సమైక్యంగా తెలుగుదేశంపార్టీని కాంగ్రెస్ వాదులు ఎదుర్కొన్నందువల్లనే ఈ పరిణామం సంభవించిందని అభిప్రాయపడుతున్నారు.

ఉపఎన్నికలు ఇచ్చిన ప్రోత్సాహంతో (ఐ) పార్టీ మరింత శక్తివంతంగా రూపొందే సూచనలు కనిపిస్తున్నాయి.

కాంగ్రెస్ ప్రవేశానికి అడ్డంకులు అన్నీ తొలగిపోయినట్లేనని భావిస్తున్నారు.

ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేక ఫలితాలొస్తాయేమోనని ఆసక్తిగా ఎదురుచూసిన డాక్టర్ చెన్నారెడ్డి వర్గం నిరాశకు గురయిందనే చెప్పవచ్చు. ఉప ఎన్నికల తర్వాత డాక్టర్ చెన్నారెడ్డి పార్టీనుంచి నిష్క్రమిస్తారని ఆయన అనుయాయులు చెప్పారు. అయితే ఫలితాలు ఈవిధంగా వచ్చినందువల్ల పార్టీనుంచి బయటకువెళ్ళడానికి ఆవర్గంలో జంకు కనబడుతున్నది. కాని చెన్నారెడ్డికి ఇప్పుడున్న కొద్దిపాటి అనుచరులుకూడా ఫలితాల దృష్ట్యా ఇప్పుడు పునరాలోచించుకుంటారని తెలుస్తున్నది. అనుచరులు వచ్చినా లేకున్నా

-కొరవ 7 పేజీలో

## 'షటప్' సాంప్రదాయం

"తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి ఉపేంద్ర అక్టోబరు 28 తేది కరీంనగర్‌లో పార్టీకార్యకర్తల సమావేశంలో కార్యకర్తలనుండి అనేక ప్రశ్నలు ఎదుర్కొనవలసివచ్చి చిక్కుల్లోపడ్డారు. చివరకు ఒక రెడ్డి కార్యకర్తను ఆయన షటప్ అనగానే, ఆయన యు షటప్ అని అదే తీవ్రతతో అన్నారు. దాంతోసమావేశంలో గందరగోళంఏర్పడింది.". 'చిత్రిక' అనే కరీంనగర్ వారపత్రిక కథనం ఇది.

గతంలో ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారుపదిమందిలో ఒకమంత్రిని పట్టుకొని 'షటప్' అన్నారనివిన్నాం. పదవుంటే పదవి తీసుకొంటాడ్ని ఆ నాడు ఆ మంత్రి తిరిగి 'యు షటప్' అని అనలేకపోయారు. ఆ షటప్‌ను, మొన్నటి కరీంనగర్ షటప్‌ను చూసిన తర్వాత 'షటప్' అనేది తెలుగుదేశం సాంప్రదాయకపదమేమోననిపిస్తుంది.

Phone : 4380
ఉమా ప్రింటర్స్-నెల్లూరు
CREATIVE PRINTERS AND ARTISTS
మా "ఉమా ప్రింటర్సు" మూసివేసినట్లుగా కొంత ప్రచారం జరుగుతున్నది, అది తప్పు. ప్రెస్ యధాతధంగా - మీ అందరి ఆదరణతో - నూతన పోకడలతో జరిగిపోతున్నది.
మీ
బి. రంగయ్య

## ఉపఎన్నిక ఫలితాలతో 'తెలుగుదేశం'లో సంక్షోభం? అల్లుడికి మంత్రిపదవి కట్టబెట్టే ఆలోచనకు ఎన్ టి ఆర్ స్వస్తిచెప్తాడా?

పార్టీలో అసలైన కాంగ్రెస్ వాదులకు స్థానం కల్పించంతోపాటు, అవకాశవాదులను పార్టీనుంచి వెళ్ళగొట్టడానికి శ్రీమతిగాంధీ పూనుకుంటారని తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కు సంబంధించినంత వరకు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కాంగ్రెస్‌లో ప్రవేశానికి ఇప్పుడు ఆమె పచ్చజెండా చూపెడతారని అంటున్నారు. ఉపఎన్నికల్లో కాంగ్రెస్(ఐ) విజయానికి పరోక్షంగా వెంగళరావు ఎంతో తోడ్పడ్డారు. కరీంనగర్ ప్రముఖనాయకుడైన శ్రీవి. జగపతిరావు కాంగ్రెస్(ఐ) విజయానికి సారధ్యం వహించి కృషిచేసేందుకు ఒప్పించడంలో వెంగళరావు పాత్ర ఉన్నట్లు తెలుస్తున్నది. అదే విధంగా ఆ సమయంలోనే తాను ప్రధాని శ్రీమతి గాంధీని సమర్థిస్తున్నట్లుగా కూడా పరోక్షంగా పత్రికాముఖంగా ఆయన వ్యక్తంచేశారు. దీనినిబట్టిచూస్తే వెంగళరావు

వి. ఆర్. హైస్కూలు ఆవరణంలో
DOG SHOW
నెల్లూరు జిల్లా
పెంపుడు కుక్కల ప్రదర్శన
నెల్లూరు జిల్లాలో మొదటిసారిగా పెంపుడుకుక్కల ప్రదర్శన 27-11-83 తేదీ ఆదివారం ఉ 11 గం. నుండి సా. 5 గం వరకు నెల్లూరు వి. ఆర్ హైస్కూలు ఆవరణలో జరపబడును. పెంపుడు కుక్కల యజమానులు తమ కుక్కలను ప్రదర్శనలో వుంచి ఆకర్షణీయమైన బహుమతులు పొందండి.
ప్రదర్శనలో పాల్గొనుటకు తగు రిజిస్ట్రేషను ఫారములు. ఇతర వివరములు నెల్లూరు పశువుల ఆస్పత్రి డాక్టర్‌గారి వద్ద నుండి పొందవచ్చును.
PHONE : 3637 -నెల్లూరుజిల్లా డాగ్ షో కమిటి

కలకాలం
మీ కట్టడాలు
కళకళలాడేందుకు...
నాణ్యతకు పేరొందిన
కోరమాండల్ సంస్థ
తయారు చేస్తున్న
విశిష్ట ఉత్పాదన
కోరమాండల్ సిమెంట్
ఆథరైజ్‌డ్ డీలర్లుగా
నియమితులైనామని
తెల్పడానికి
సంతసిస్తున్నాము.
కామాక్షి ఏజన్సీస్
కామాక్షి స్టీల్స్ అనుబంధ సంస్థ
(సిమ్లా హోటలు దగ్గర)
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్ : 3579
PEN PUB / KS / 4 / 83

# దిక్కూ దివాణం లేని చక్కెర ఫ్యాక్టరీ!

దాదాపు పన్నెండుకోట్ల ఖర్చుతో నిర్మితమై, ఈనాటికి పదికోట్ల నష్టానికి లోనవు తున్న కోవూరు సహకార చక్కెరఫ్యాక్టరీ పరిస్థితి అమ్మఅబ్బలేని అనాధలాగా అస్తవ్యస్తంగా, దుస్థితిలో పడివుండటాన్ని ఆవిష్కరిస్తుంది.

ఈ ఫ్యాక్టరీ ఖర్మ ఏమోకాని, మొదటి

## ఏ మొగుడూ నాలుగునాళ్లు కాపురం చేయలేదు!

★

## అకౌంట్స్ శాఖ అబందర!

★

## పాలకవర్గంలో పొరపొచ్చాలు!

నుండి ఒక్క క్రషింగ్ సీజను కైనా పూర్తిగావున్న మేనేజింగ్ డైరెక్టరులేరు. ఒక్క వెంకటేశ్వరరావు తప్ప, ఎం. డి. గా వచ్చిన వారందరూ 'పైన్నీ లైర్దు' వంటి వారనటం వారిని చిన్నబుచ్చటం కాదు. ఇంతెందుకు; పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ బంగారురాజు రెండుసార్లు ఇంచార్జి ఎం.డి గా వ్యవహరించాడు, పరిశ్రమలశాఖ దర్శకులుగాక అదనంగా చక్కెరఫ్యాక్టరీ సంగతి చూసేదానికి ఆయనకు వ్యవధి ఎక్కడుంటుంది? కానుగోళ్లు గిట్టుగోళ్ళవంటి ద్రవ్యవ్యవహారాల్లో ఏమైనా శ్రద్ధ వహిస్తారేమోకాని, పాపం ఆయనకు ఫ్యాక్టరీకి రావడానికి కాని పరిపాలన చూడడానికికాని, రైతులకు చెల్లించవలసిన బకాయి చెక్కులమీద సంతకాలు చేయడానికి కాని ఆయనకు సమయం దొరకదు. పేరేకాదు, ఆపదరాజుగారు కంగారే అయ్యారని ఫ్యాక్టరీ పాలకవర్గం అధ్యక్షులు శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డి ఆరోపిస్తున్నారు. వెంకటేశ్వరరావుగారు పేటకఎం.డి. కొంతకాలం వుండివారు. ఫ్యాక్టరీకి ప్రాణం పోసి, రాత్రింబవళ్లు శ్రమించి రైతులలో విశ్వాసాన్ని పునరుద్ధరించలేని, చెరకు సాగుచేయించి, ఫ్యాక్టరీ పనిచేయడానికి కారణభూతుడైనవాడు శ్రీ వెంకటేశ్వరరావు. అనారోగ్యమే కారణమో, లేక ఇతర కారణాలేమైనా వున్నాయో ఏమోకాని. ఆయన మధ్యలోనే వెళ్ళిపోయారు. తర్వాత సోమేశ్వరశర్మ గారిని వేశారు. శర్మగారు మంచి అధికారి; చైతన్యవంతులు, సమర్థులు, శ్రద్ధాసక్తులు గలవారేకాదు; నిజాయితీ పరులుకూడా. 1982-83 సీజను క్రషింగ్ ఆయన అధ్వర్యంలోనే జరిగింది. చెరకు ఆడటంపూర్తి అయింది, లెక్కాపక్కాం పరిశీలిస్తున్నారు. రైతులకు పూర్తిగా డబ్బుకూడా చెల్లించలేదు, ఇంతలో మాజీ కలెక్టరు శ్రీ మునిరత్నం కోసంగా శర్మగార్ని ఇక్కడనుండి లేపవేశారు. మునిరత్నంగారు అనుభవమున్నవారు. స్థానికులు, పైగా కలెక్టరుగా చక్కెరఫ్యాక్టరీ వ్యవహారాలు తెలిసినవారు. కాని అనుసరిది చిన్నదైంది, అదీగాక ఈ చిన్న వుద్యోగాన్ని ఆయన ఎన్నుకొన్న కారణం రిటైర్‌మెంటుకు ముందు కొన్నాళ్ళ విశ్రాంతిగా, ప్రశాంతంగా కాలం గడపవచ్చుననేదే. ఆయన ఆగస్టు ఆఖరున రిటైరైపోయారు, మళ్లీ బంగారురాజే ఇంచార్జి అయ్యారు. ఆయన నవంబరు ఆఖరున రిటైరవుతున్నారు. రిటైరయ్యేవాళ్ళకు ఇంక దేనిమీదైనా దృష్టి వుండవచ్చునేమోగాని, ఫ్యాక్టరీ మంచిచెడ్డలమీద శ్రద్ధ ఎట్లా వుంటుంది? ఈ విధంగా కోవూరు చక్కెర ఫ్యాక్టరీతో ఒక్క మొగుడూ పదిరోజుల కాపురం చేసిన పాపానపోలేదు. అందరూ దానితో భోగించినవారేకాని. దాని మంచిచెడ్డలు చూచినవారులేరు. అదే దాని దురదృష్టం, దాని దుస్థితికి అదేకారణం.

ఫ్యాక్టరీకి పాలకవర్గం ఒకటుంది, దాని ఛైర్మన్ మేనకూరు బాలకృష్ణారెడ్డి. అందులో రెండుగ్రూపులట, ఆ పేరికతో అది సమర్థంగా పనిచేయగలుగుతున్నట్లు లేదు. బోర్డులోని విభేదాలు ఫ్యాక్టరీ

— కొరవ 10 పేజీలో

## జిల్లాలో పదిహేను వేల ఎకరాలలో సాగవుతున్న నిమ్మతోటల ఆదాయం నికరంగా నిలుపుకోవాలంటే సస్యరక్షణ విషయంలో తగుశ్రద్ధ వహించాలి

## నిమ్మ

నెల్లూరుజిల్లాలో నిమ్మతోటల పెంపకం విస్తారంగా జరుగుతూంది, ముఖ్యంగా రాపూరు, పొదలకూరు, గూడూరు, వెంకటగిరి వగైరా ప్రాంతాలలో దాదాపు 16 వేల ఎకరాలలో నిమ్మ తోటలను పెంచుతున్నారు.

నిమ్మతోటలనుండి సంవత్సరానికి ఎకరాకు రు వేల నుండి రు 8 వేలదాకా ఆదాయం వస్తూంది. ఈ ఆదాయాన్ని నికరంగా నిలపుకోవాలంటే, నిమ్మతోటల సస్యరక్షణ విషయంలో తగుశ్రద్ధ వహించాలి. అందుకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలవిశ్వదపరుస్తున్నాము.

### పురుగుల బెడద

నారింజపురుగు :

గొంగళిపురుగు, గోధుమరంగు నలుపురంగు కలిపినట్లుగా వుండి, పైన తెల్లటి మచ్చలుంటాయి. ఇవి పెద్దవైన తర్వాత ఆకుపచ్చగా మారుతాయి, ఇవి లేతఆకులు కొమ్మలు తినేస్తాయి: అందువల్ల దిగుబడి తగ్గిపోతుంది.

వీట్ని నివారించడానికి బి హెచ్ సి. 50 శాతం మందునుగాని, డి. డి టి 50 శాతం మందును 3 గ్రా. ఒకలీటరు నీటితో కలిపి చెట్లు పూర్తిగా తడిసేట్లు పిచికారిచేయాలి,

ఆకుముడత :

(లీఫ్‌మైనర్) లేతపసుపు పచ్చని రంగులో నలిపురుగులు గోధుమరంగు కలిగి ఆకుల పొరలలోకి ప్రవేశించి మెత్తని భాగాన్ని తినడంవల్ల లేత కొమ్మలు, ఆకులు, వంకరటింకరగా ముడతలు పడి తర్వాత యెండిపోయి రాలిపోతాయి.

వీటికి డి. డి. టి. 50 శాతం 3 గ్రా. ఒక లీటరు నీటిలో కావలసిన మందును తయారుచేసి పూర్తిగా లేత చెట్లు తడిసేట్లు పిచికారిచేయాలి. ఎండోసల్ఫాన్ 35 శాతం మందును ఒకలీటరు నీటిలో 2 మి. లీ. చొప్పున కలిపి పిచికారిచేయాలి. లేక మెటాసిడ్ 50 శాతంమందును ఒకలీటరు నీటిలో 2 మి లీ, మందు కలిపి పిచికారి చేయాలి, లేక నువక్రియాన్ 50 శాతం మందును, ఒక లీటరు నీటిలో 2 మి లీ. మందు కలిపి పిచికారిచేయాలి,

స్కేలు పురుగులు :

చెట్ల మొదలుపైన, కొమ్మలమీద తెల్లగా సున్నం పూసినట్లుగా తన్నట్లయితే అవి స్కేలు పురుగులని గ్రహించాలి. ఈ పురుగులు కొమ్మలపైన మొదళ్లపైన వుండి రసాన్ని పీల్చి ఎక్కువగా యెండుపుల్లలు వచ్చేట్లుచేస్తాయి. దిగుబడి తగ్గిపోతుంది.

మలాథియాన్ 50 శాతం 2 మి.లీ.గాని లేక మైటాసిస్టాక్సు 25 శాతం 2 మి లీ. గాని ఒకలీటరు నీటిలో కలిపి చెట్ల మొదలు, కొమ్మలను పూర్తిగా తడిసేట్లు పిచికారి చేయాలి.

పేను, పొలుసు పురుగులు:

పేను ముదురు గోధుమరంగులో వుండి గుంపులుగుంపులుగాచేరి కొమ్మలు ఆకులనుండి రసాన్ని పీల్చడంవల్ల ఆకులు ముడుచుకొనిపోతాయి; కొన్ని సమయాలలో పువ్వులు పుష్పించకుండా పోయేస్థితికూడా వుంది, చెట్టుకు కాయలు పట్టవు.

పాస్ఫామిడాన్ 85 శాతం 2 మి.లీ. గాని,రోగర్ 30 శాతం 3 మి. లీ.గాని, నువక్రాన్ 40 శాతం 2 మి.లీ. గాని, మెటాసిస్టాక్స 25 శాతం 2 మి.లీ, గాని ఒక లీటరు నీటిలో కలిపి కావల్సిన మందును తయారుచేసి పిచికారిచేయాలి,

పిండిపురుగు :

చెట్ల ఆకులపైన. కొమ్మలపైన ఈ పురుగులు గుంపులు గుంపులుగా చేరి రసాన్ని పీల్చివేయడంవల్ల చెట్టు పెరుగు

—కొరవ 11 వ పేజీలో

ఆర్. పద్మనాభం
వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు


## అయస్కాంత చికిత్స.

రక్తపుపోటు (High & Low) ఉబ్బసము (Asthma) మరియు దీర్ఘకాలపు నడుమునొప్పులు. మోకాళ్ళనొప్పులకు. అయస్కాంత చికిత్సచేయబడును.

డా॥ నాగేశ్వరరావు, M.B.B.S.
వెంకటసుబ్బయ్య కంటి వైద్యశాల,
మవేదారుపేటరోడ్డు-నెల్లూరు-1

## Kelvinator
REFRIGERATORS




AUTHORISED STOCKIST : Phone : 5078
SALES & SERVICE
Sainathan & Company,
NELLORE - 524 001




## చార్మినార్ రూఫింగ్ రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- చౌకా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

ASP/HACP/825/TEL

అథరైజ్డ్ స్టాకిస్ట్: M/s. టంగుటూరి గురవయ్య అండ్ కో.,
8-5 1H పెద్దబజారోడ్డు - కావలి - 524 201
ఫోను: 179.

# శివారెడ్డి పద్యాలు

## జమీన్‌రైతులో వేమన

పి. వి. రమణారెడ్డి వేమన్నలోగట్టి
రైతులందు అమ్మ కమ్మదనము
రోజుగాకపోయ్యు, రుచిజూవగలిగారు
పీక్లి వట్టు! మనకు యిదో కథావృ!

ఒక్కొకవద్దెము లేకు
తక్కువలా వేమ్న గొప్పతత్వవేత్త పే
రెక్కిన వక్కుని లేదివు
వాక్కులేని అంతటోరు వేర్పరా నేడు!

చదువుకోం పేరగాస్త్రాము. వర్లిం
నాటకాదు, శేనెలేలరాంటి
వెన్నలాంటిరైత ఏద్దులుచివర్చిందో
ఏవిధంగ వేమ్న తేర్పడిందో!

రాకపోనివారు రణ్నారుముఖ్యాలు
భ్రమ్మరించినారు కమ్మదనము
తెలుగువారి క్రొత్త వెలుగులా పెట్టారు
ఉపినారు అప్పై యుపకారన్ని

అటవెలదులకును అటపాటలనేర్పి
వరలా ప్రముఖుడు రాచిపోని
తెలుగుపాతకులకు తేపిదివింటెప్పై
తరలెమెటకా దీపత్రారవేమ్న

రాదిపోనివాడు పేరంతపారాన్ని
పారబట్టినారు వందికులను
దుమ్మురులిపినారు దొడ్డపేరుంపెన్ల
అమ్మకేలము కట్టుతువులేదు!

భాగవతము దరవజల్ల, బట్టిబట్ట
బల్ల రాకణాన్ని బ్రహ్మవేత్త
వీరగాయోగి వేమన్నపద్యాలు
వింటెరాలు చదువుకుంటెమేలు!

### ప్రారబ్ధకర్మ

ఇదుమలందరే పొందవచ్చ.
ఆదివిపొందగా రాముడంతటివాడు,
మదిగట్టక కూర్చుంటే
ఏరువడు ప్రారబ్ధకర్మ పెంటాడుతుంది!

చెప్పగాడు వనకు ఎప్పుడేమౌతుందో
ఏమి జరుగుతుందో ఎవ్వరెరుగు!
ప్రతిటియాశ్వద్దేపు వంచవేశ్వరువియల్ల
మా రావేమిచేదు, మా లోకెరు!

### రామోజీరావు

రామోజీరావుగారు!
రామెందుకు పాటలుస్తా కలదూర్పేటి!
మేమంటె దానిలోవు
టూము పెరిగినాము ఎన్నొతరతరములంగా

కాంగిరేసు తమకు కానిదేమిగాదు,
ఇందిరమ్మ అంటె వెగటుగాదు
కాకపోతె ఏదోకా న్త రామారావు
అంటె ప్రీతి, కాదు ద్వేషపెదవ్వు!

### ఎమ్. ఎస్. రెడ్డి

మల్లెమాల! కవికి మ కొక్కటావిన్నియ్య
నినిమాలా. చేయిచేయి గలిపి
ఆంధ్రతారలకొటి అదల! వివుంది
అదవరువు, దుర్యోధనవరం!

ఏమి తవముజేసె, ఏదేవివర్పిపై
తరతరాలు ఏమి తవము జేసె
కారలకోటిపొత్తు రాయుడున్నాడి!
అవ్వె పేరు నే తమునకన్న!

తన్నుజడుగుసెయకు తారల్లోవేముంది
ఆ త్రివెదుకాస్తె వేత్తిలోని
తకుకు వెతుకు కులకు

తక్కింది మామూలు
తాతగారు వట్టి తరకతారు!

### వినోదయాత్ర

ఎక్కడ హార్బర్‌హిల్సు,
ఎక్కడపెళ్లిళ్ళు ఎక్కడెక్కడివారో
వాక్యాఇదంలో మృత్యువు
రక్కని కెరమైరి బ్రహ్మనాధ హరిహర!

మందుమాకుది లు మండంలోపడిపుడలు
అంతరించిపోకె చింతలేదు,
హుశ్యదానుఅద్దై అవారత వెలిగాపై
కుంపటోద్దిమనకు కుదిరిపోదీ.


**టెలివిజన్‌లు ఉచితముగా రిపేరు చేయబడును.**

ప్రత్యేకముగా
**WESTON-CROWN-BHARAT**
మరియు అన్నిరకముల COLOUR, BLACK & WHITE
మరియు VIDEO సర్వీసు చార్జి లేకుండ ఉచితముగా
రిపేరు చేయబడును.

**Parags House of Comforts**
A-7 & 9, Aurobindo Nagar,
NELLORE-524 003.



లేడి డాక్టర్, స్టాఫ్ నర్సులు

**కావలెను**

నెల్లూరులోని ఒక అధునాతనమైన నర్సింగ్‌హోంలో పనిచేయుటకు

**లేడి గైనకాలజిస్టు మరియు స్టాఫ్‌నర్సులు**

కావలెను. అర్హతలు కలిగినవారు ఈ క్రింది చిరునామకు వ్రాసిగాని,
టెలిఫోను ద్వారాగాని సంప్రదించ వచ్చును.

ఫోను: 5054

Advt. Box No. 349
జమీన్‌రైతు — నెల్లూరు.


## స్వప్న ప్రయాణం

(2 వ పేజీ తరువాయి)

తెగిన తల్లిమాపిన అనతిచిత ప్రాంతాలను హోర్యంగా చూస్తూపోయారు. అక్కడ క్షేమ్నవాళ్ళందరూ "కార్యకూరుడు, ఆత్మ వంతు, లార్యవంత్యుంచిత దవిరం, సుకుమారు, లంఘమరులు పుట్టలోగులు, రణవీర పురుషువరుడు" గాబట్టి తాను 'వీరమాత' కాగలిగానంటే వగర్వంగా వింటారు. అయితే తన వంతానమంతా ఇలాంటివేకాదని తానే చెబుతుంది. కొందరు తల్లివిచిబి, పెండ్లివారి వ జన "హరికి వనుండేయ నొప్పు యా వేషము వేసియున్నారు." వియ్యాలవారి వలె, "దొరలలోద పెండ్లిపెత్తనముల నేయ వెరలినారు" వీరు మాంటేగూ. చెమ్స్‌ఫర్డ్ వంస్కరణల ప్రలోభంతో టి ఎన్నికలలో పాల్గొనేందుకు, ప్రభువులతో కలిసిమెలిసి పరిపాలనాధికారం కొంతకు కొంతైనా దక్కించుకునేందుకు తంటాలు పడుతున్న పెద్దమనుషులేనని సూటిగా తెలియజేస్తారు. సురేంద్రనాథ్ బెనర్జీ వంటివారు కూడా కాంగ్రెసునుంచి వైదొలగి 'నేషనల్ లిబరల్ ఫెడరేషన్' వంటి సంస్థను స్థాపించుకొని [illegible]

[illegible]

AVAILABLE AT OFF SEASON PRICES


FANTASTIC OFFSEASON DISCOUNT
**ALLWYN** REFRIGERATORS WITH **HITACHI** Compressors
7 YEARS WARRANTY
TABLE TOP FREE
**REDDY & REDDY** TRUNK ROAD, NELLORE. Phone: 3666



**శ్రీ అనంత కోదండ రామాలయం**

మానేగుంటపాడు కోవూరు తాలూకా

శ్రీ మదష్టాక్షరీ మహాక్రతువు

స్వస్తిశ్రీ రుధిరోద్గారి మార్గశిర మాసములో స్వామివారి సన్నిధిన నవాహ్నిక దీక్షతో శ్రీ మదష్టాక్షరీ మహాక్రతువు జరుగును. ఇందుకు ప్రతీకగా

కర్షణ (యజ్ఞ భూమిని దున్నుట) మనబడు కార్యము ఈ కార్తీక బహుళ ఏకాదశి బుధవారం 30-11-83 తేది జరుగును కావున భక్తులెల్లరూ పై కార్యక్రమములో పాల్గొని భగవత్కృపకు పాత్రులు కాగోరెదము.

శివ ముఖ్య :

వైఖానస ఆగమ పండిత భావనాచార్యస్వామి

# అవార్డుల్లో 'మేఘసందేశం'

బ్రహ్మానందరావు

మద్రాసులోని కళాసాగర్ సాంస్కృతిక సంస్థ 1982 కి ఫిలిం క్రిటిక్స్ అవార్డులను ప్రకటించింది.

ఉత్తమ చిత్రంగా 'మేఘసందేశం'. దర్శకుడుగా దాసరి నారాయణరావు. కథానాయకుడుగా అక్కినేని నాగేశ్వరరావు. నటిగా జయసుధ. సంగీత దర్శకుడుగా రమేష్ నాయుడు. ప్లేబ్యాక్ గాయనిగా పి సుశీల 'మేఘసందేశం' చిత్రానికి సంబంధించి ఎన్నికైనారు. ఉత్తమ నటుడుగా 'శుభలేఖ' చిత్రంలో నటించిన చిరంజీవి. నటిగా 'కోకిలమ్మ'లో నటించిన సరితకు ప్రత్యేక బహుమతులు లభించాయి. ఉత్తమ సహాయనటుడుగా 'ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య'లో నటించిన గొల్లపూడి మారుతీరావు. నటిగా 'మనిషికో చరిత్ర'లో నటించిన అన్నపూర్ణ ఎన్నికయ్యారు. హాస్య నటుడుగా 'నాలుగు స్తంభాలాట'లోని సుత్తివేలు, ఉత్తమకథకుడుగా 'శుభలేఖ' కె. విశ్వనాథ్, రచయితగా 'నాలుగు స్తంభాలాట' జంధ్యాల, గేయరచయితగా 'ఏకలవ్య'లో 'ఇది మల్లెల విరిసిన ఉదయం' పాట రచయిత మల్లెమాల, ఉత్తమగాయకుడుగా 'గృహప్రవేశం'లో 'దారిచూపిన దేవత' పాడిన జేసుదాసు ఎన్నికైనారు.

న్యాయనిర్ణేతలుగా ఇండియన్ టుబాకో కంపెనీ, విశాఖపట్నం ఏరియా మేనేజర్ చిత్తరంజన్, ఆంధ్రయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ తుమ్మల వేణుగోపాలరావు, కథకుడు బలివాడ కాంతారావు వ్యవహరించారు.

ఈ బహుమతుల ప్రదానోత్సవం డిసెంబరు 11 తేదీన వత్సవర్ కోటంలో జరుగుతుంది.

ఈ సంవత్సరం ఖర్చులు ఎక్కువ చేయకుండా, పొదుపుచేసి, గేట్ కలెక్షన్స్‌తోపాటు కొంత మొత్తాన్ని వరద బాధితుల సహాయనిధికి కళాసాగర్ ఇవ్వదలచుకున్నదని కార్యదర్శి మధన్ తెలియ చేశారు.

కళాసాగర్‌వారు ప్రతిసంవత్సరమూ ఫిలింఅవార్డ్స్ ఇస్తూనే ఉన్నారు. ఈ సంవత్సరం ప్రకటించిన అవార్డ్స్‌లో చాలాభాగం ఇంతకుముందు జాతీయ బహుమతులనో, నంది బహుమతులనో గెల్చుకున్నవే. 1982 బహుమతులను 1983 అంతంలో ప్రకటించ

—కొరవ 11 వ పేజీలో

ఏదో ఒక వూరు. ఆ వూళ్లో ఒక భూస్వామి లేక రాజకీయ నాయకుడు. వారు నిర్వహించే దురాగతాలు. నిప్పులో వుప్పులా వారి చేతిక్రింద ఒకరోయిద్దరో కలుసవటం, ఒక రౌడీగుంపు. వీటిని ఎదిరించే యువనాయకుడు. ఆరని విప్లవము తీరని ప్రేమ. వీటిని కేంద్రంగా చేసుకొని ఇటీవల తెలుగుసినిమాలు చాలా తయారవుతున్నాయి. ఆ కోవలో పడ చెందే కోదండరామిరెడ్డి దర్శకత్వంలో తయారైన "ఖైదీ" చిత్రం.

ఈ ప్రపంచమే ఒక చెరసాల. ఇందులో అందరూ ఏదోఒకరూపంలో ఖైదీలే. వీరభద్రయ్య అనే భూస్వామి స్వార్థానికి నిరంకుశత్వానికి ఖైదీ. ఇతని కొత్తదైన అపూరి మునసబు కిరణము బానిసత్వానికి ఖైదీలు. వీరభద్రయ్య కూతురు మధుంత పేదవాడైన సూర్యం ప్రేమహృదయంలో ఖైదీ. వీరభద్రయ్య విసిరిన విషవలయంలో చిక్కుకున్న పరిస్థితులకు సూర్యం ఖైదీ.

సూర్యం ఇంటికిపేద. తెలివికి పెన్నిధి. వీరభద్రయ్య కూతురు మధు అతని సూర్యాన్ని కాలేజీవాతావరణంలో

## ప్రేమ, పగ, ఫైటింగులు, షూటింగులు. ఇవే ఐనా చిత్రం పకడ్బందీగా ఉంది!

ప్రేమిస్తుంది, పెండ్లిచేసుకోనిశ్చయించుకుంటుంది. వీరభద్రయ్యకు యిది మింగుడు పడదు. సూర్యం కుటుంబంపై కక్ష సాధిస్తాడు, సూర్యం తండ్రిని హత్యచేసి ఆత్మహత్యగా మార్పుచేస్తాడు. సూర్యం

# ఖైదీ

అక్క హత్యానేరాన్ని సూర్యంనెత్తికి చుట్టాడు, ప్రతీకారచర్యగా వీరభద్రయ్యను హతమార్చేందుకు వెళ్తున్న సూర్యాన్ని పోలీసులు అరెస్టుచేస్తారు, పోలీసు కస్టడీనుంచి తప్పించుకుంటాడు.

—కొరవ 11 వ పేజీలో

# ప్రశ్నలు-జవాబులు

ఎం. డి. ఖాజా వి ఆర్ పల్లె

దాసరి నారాయణరావు చిరునామా తెలియజేస్తారా?

—బజుల్లారోడ్, టి.నగర్ మద్రాసు-17

ఎస్.కె. మునీర్ అహ్మద్ గూడూరు

నృత్యదర్శకుడు సలీం కొత్తఅడ్రసు?

—వార్ది ఉస్మాన్‌రోడ్. టి. నగర్. మద్రాసు - 17.

కె. ఎం. కె. రెడ్డి కనుపూరు

కొత్త నటీనటులు కావాలని ప్రకటనలు వేస్తుంటారు. వారికి దరఖాస్తు పంపమంటారా?

> ప్రశ్నలు
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి
>
> Kolanu BramhanandaRao
> 20 Doraiswami Gramani Street,
> Madras-600 026

—వాటిలో దగాకోరులూ ఉన్నారు. నిజాయితీ గలవారూ ఉన్నారు. చేరేముందు అనుభవం ఉన్నవారి సహాయం పొంది చేరండి. లేకపోతే నష్టపోతారు.

జ్యోతి నెల్లూరు

i) రామచందర్, సుమన మిత్రులా? రామచందర్‌కు తెలుగువచ్చునా?

—ఇద్దరూ స్నేహితులే. రామచందర్ మాటికి నూరుపైసల తెలుగువాడు.

ii) చాలామంది కాలేజి విద్యార్థినులు సుమన నటించిన చిత్రాలను కేవలం గ్లామర్‌కోసం చూస్తారు, అవునా?

—సుమన అందగాడు కాబట్టి అయి ఉంటుంది, కాని అతనిలో నటనపాటవం కూడా వుందని వచ్చే చిత్రాలు రుజువు చేస్తాయి.

ఎ. నారాయణరావు ఇన్నపల్లి


కృష్ణంరాజు 'బాబులుగాడిదెబ్బ' విడుదల కాకపోవడానికి కారణం?

—"బాబులుగాడిదెబ్బ" షూటింగ్ అయిపోయి చాలాకాలమైంది. ఆ చిత్రం తర్వాత ఆ నిర్మాతలు రెండు మూడు చిత్రాల్నికూడా విడుదల చేశారు. కాని 'బాబులుగాడిదెబ్బ' మాత్రం [illegible]


National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

INL-2470

